క్లుప్తంగా

ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



పిడుగురాళ్ల: పట్టణంలోని వేంచేసియున్న ప్రసన్నాంజనేయస్వామి కల్యాణ, రథోత్సవ మహోత్సవం పురస్కరించుకొని ప్రసన్నాంజనేయ స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రసన్నాంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి కాసు మహేష్‌రెడ్డిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కాసు వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు చింతలపూడి అశోక్‌కుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, జూలకంటి శ్రీనివాసరావు, పతంగి అమర్, కౌన్సిలర్ అప్పిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

బాలయేసు మహోత్సవాలు



గురజాల : నగర పంచాయతీలో బాల యేసు మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు మహిమలను వివరిస్తూ స్టేట్ బ్యాంకు నుంచి గుడ్ న్యూస్ ఇంగ్లీష మీడియం హైస్కూల్ వరకు బాలయేసు తేరును ర్యాలీగా బయలుదేరారు. అనంతరం బాలయేసు మహోత్సవ సమష్టి దివ్యబలి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ. పుష్పరాజు, మైకేల్, సిస్టర్‌లు అరుల్ రోజ్, శిసిల్, జోస్మిన్ రోజా, విచారణ గురువులు, గుడ్ న్యూస్ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

మాచర్ల: పేద మహిళలకు మాచర్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వైభవ్ రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో మహిళా సాధికారత కొరకు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. కేసీసీ జనరల్ మేనేజర్ వెంకట రమణ, హెచ్‌ఆర్ గుడేటి శ్రీనివాసరావు, డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్యలు మాట్లాడుతూ వెనుకబడిన ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమర యోధులకు నివాళులర్పించి 20 మంది పేద మహిళలకు రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, కార్యదర్శి నిమ్మగడ్డ సురేష్, ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్‌వలి కుట్టు మిషన్లు అందజేశారు. కోశాధికారి తుమ్మల రాధ, కనక, చెరుకూరి నరసింహారావు, కోనేరు శంకర్, ఆలేటి కోటేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, వాసు, ప్రసాద్, శ్రీనివాసరావు, లాఫ్, జాగృతి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత



విజయపురిసౌత్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయా తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు వరుసగా రూ.3000, రూ.2000, రూ.1500 చొప్పున, స్పెషల్ ప్రైజులు రూ.1000 చొప్పున మొత్తం రూ.45,000 మోదుగురు సుబ్బారావు అధ్యక్షతన విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నందుకు హెచ్‌ఎం లక్ష్మీ పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ రామచంద్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కులే కాదు బాధ్యతలను గుర్తించాలి



పిడుగురాళ్ల: హక్కులే కాదు బాధ్యతలు గుర్తించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ దేవంద్రనాథ్ అన్నారు. పట్టణంలోని ఏబీసీ స్కూల్‌లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ దేవంద్రనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ రాజ్యాంగం అంబేడ్కర్ ప్రసాదించిన అమూల్యమైన గ్రంథమని, దీని ద్వారా సంక్రమించిన హక్కులను అనుభవించటమే కాకుండా దేశపౌరుడిగా బాధ్యతలను స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన పోటీల్లో రోబోటిక్ హౌస్ టీమ్‌కు చాంపియన్‌షిప్ కప్‌ను అందించారు. ఇతర విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల చైర్మన్ ఏకే అయ్యంగార్, ప్రిన్సిపాల్ రమాదేవిలు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ దేవేంద్రనాథ్‌ను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాచర్ల బీజేపీ కార్యాలయంలో...



విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో...



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంవీఐ శేషురెడ్డి



జాతీయ జండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య

ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల పిరమిడ్‌ల ప్రదర్శన



విజయపురిసౌత్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద...



ప్రత్యేక వేషధారణలో దాచేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మాచర్ల మున్సిపల్ కార్యాలయం వద్ద...

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

మాచర్ల: నియోజకవర్గం, పట్టణంలో రిపబ్లిక్ డే ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేసి గణతంత్ర వేడుకలు జరిపారు. అందులో భాగంగా మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జిలు ఎస్.శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్, పల్లెపోగు ప్రశాంత్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవ సందేశమిచ్చారు.

పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఈఈ జె.సింగయ్య, పట్టణ సీఐ ప్రభాకర్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ నరేంద్రరెడ్డి, డీఆర్‌డీఈ విభూషణరావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టౌన్ ప్లానింగ్ అధికారి లక్ష్మి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ లక్ష్మారెడ్డి, ఎస్‌బీఈ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రిటైర్డ్ తహసీల్దార్ నందా నర్సింహయ్యలు జెండా ఎగురవేసి సందేశాలిచ్చారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, కళాశాలల్లో ఆయా ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు, వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ క్లబ్ అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, లయన్స్, రోటరీ, ఆర్యవైశ్య మహిళా, ఆటపా క్లబ్‌ల ఆధ్వర్యంలో, వివిధ సచివాలయాల పరిధిలో కౌన్సిలర్లు, అడ్మిన్‌లు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి, నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు పలువురిని ఆకర్షించాయి. పట్టణంలోని లూథరన్ చర్చిలో పశ్చిమ సినడ్ బిషప్ ఐజయ్య, సంఘ పెద్దలు, ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ రాయపరెడ్డి, తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ రవి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో...

మాచర్ల: స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజల గణాంకాల కోసం ఎంతో కృషి చేసిన మహనీయుల సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ ధూళిపాళ్ళ వేణుబాబు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ నేతలకు నివాళులర్పించారు. కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అధికారులు డీఈ సుభాని, ఏఈ ఆదిత్య, గాయత్రి, ఆర్యవైశ్య సంఘ నాయకులు, మెప్మా ప్రాజెక్టు ఇన్‌చార్జి రాజశేఖర్ పాల్గొన్నారు.

గురజాలలో గణతంత్ర దినోత్సవం

గురజాల : నియోజకవర్గంలోని మండలాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకున్నారు. మహాత్ముల త్యాగాలు మరువలేనివని పదవ అదనపు జిల్లా జడ్జి ప్రియదర్శిని, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అలేఖలు అన్నారు. స్థానిక కోర్టు భవనంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.నగేష్, పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ జగదీష్, సీఐ ఆవుల భాస్కర్, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ శివన్నారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌసియా బేగం, సబ్ జైలులో జైలర్ సుబ్బారెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ ప్రశాంతి, విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో రిటైర్డు ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జాతీయ జెండాను ఎగుర వేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్

మాచవరంలో...

మాచవరం: మండల కేంద్రమైన మాచవరంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ క్షమారాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నన్నె, జెడ్పీటీసీ శివయాదవ్‌లు జెండా వందన కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ, హైస్కూల్‌లో హెచ్‌ఎం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

మహనీయుల త్యాగాన్ని మరువలేము

మాచర్ల రూరల్: భారత రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ కృషి మరువలేనిదని తహసీల్దార్ బి.కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌లు బత్తుల వాణి, రమణ, ఆర్ఐ అనిల్ కుమార్, వీఆర్‌ఓలు ఆరుముళ్ళ నాగేశ్వరరావు, భాస్కర్, జలీల్, ప్రశాంతి, టైపిస్టు శ్రీవల్లి, రామకృష్ణ సేవా సమితి కన్వీనర్ మెట్టు గోవిందరెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ రామకృష్ణారావు, రిటైర్డ్ తహసీల్దార్ నరసింహయ్య, గాలీబ్, లాల్ సాహెబ్ తదితరులున్నారు.

కారెంపూడిలో...

కారెంపూడి: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అలాగే శ్రీచక్ర సిమెంట్స్‌లో ప్లాంటు ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రమ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

రెంటచింతలలో...

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ పిన్నం బ్రహ్మయ్య, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎల్ఐ శ్రీనివాసరావు, ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సింహాద్రి మోహన్, మిట్టగుడిపాడు సచివాలయం వద్ద సర్పంచ్ గౌట్టం ప్రమీల, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ నాగార్జున, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమాలలో సర్పంచ్‌లు మున్నా చంద్రం, పోట్ల చంద్రారెడ్డి, మండలపు విజయలక్ష్మి, సీహెచ్ కిరణ్‌కుమార్, నల బాలునాయక్, కార్యదర్శులు అనంత కోటేశ్వరరావు, సుబ్బారావు, బాలునాయక్, ఏపీవో జయచంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో...

విజయపురిసౌత్: గణతంత్ర వేడుకలను విజయపురి సౌత్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మహమ్మద్ షఫీ జాతీయ పతాకం ఆవిష్కరించి మాట్లాడారు. లాంచీ స్టేషన్‌లో మేనేజర్ వినయతుల్లా, హరిత రిసార్ట్‌లో మేనేజర్ సురేందర్ రెడ్డి, ఎత్తిపోతలలో మేనేజర్ దత్తు, అంబేడ్కర్ విగ్రహం వద్ద స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం లక్ష్మి, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.మేరీ మంజుల, ఏపీఆర్‌సీలో వైఎస్ఎస్ చౌదరి, ఏపీఆర్జేసీలో ప్రిన్సిపాల్ సరోజిని, జాతీయ జెండాలను ఎగురవేసి ఆనాటి త్యాగధనుల గురించి వివరించారు. ఆడెపు కోటయ్య, డా.బసివిరెడ్డి, కాంట్రాక్టర్ లక్ష్మయ్య, సత్తిబాబు, పరమేశ్వరరావు, చంద్రశేఖర్, శ్రీను, రాహుల్ పాల్గొన్నారు.

దాచేపల్లిలో...

దాచేపల్లి : గణతంత్ర వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఎంవీ అప్పారావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పప్పుల రత్నం, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజా, పోలీస్‌స్టేషన్‌లో సీఐ భాస్కర్, మైనింగ్ కార్యాలయంలో ఏడీ ప్రకాష్‌బాబు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. గామాలపాడు సాగర్ సిమెంట్స్ ప్రాంగణంలో భారీ జాతీయ జెండా వద్ద గణతంత్ర వేడుకలు కార్మికులతో కలిసి యజమాన్య ప్రతినిధులు నిర్వహించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర వేడుకలు వైభవంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల మహనీయుల ప్రత్యేక వేషధారణలు ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రాజ్యాంగాన్ని గౌరవించాలి: కమిషనర్

పిడుగురాళ్ల: భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు గౌరవించాలని మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు చాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్రరావు, పోలీస్‌స్టేషన్‌లో పట్టణ సీఐ శ్రీరాం వెంకట్రావు, జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి మురళీ గంగాధర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద...



వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో...

వెల్దుర్తిలో...

వెల్దుర్తి: మండలంలోని పలు గ్రామాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాద్ మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించి మాట్లాడుతూ దేశానికి సర్వసత్తాక గణతంత్ర దినోత్సవం జరుపుకోవటం సంతోషకరమన్నారు. గుండ్లపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో తోట వీరాంజి, జవిశెట్టి మొద్దయ్యలు జెండాను ఎగురవేశారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో రాయసూతల సురేష్ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లలు, కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.



గురజాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...



మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో...



దాచేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద...



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కారెంపూడి తహసీల్దార్

పీఆర్కేను కలిసిన నాయకులు, కార్యకర్తలు



పీఆర్కేను కలిసిన వివిధ గ్రామాల నాయకులు



జిల్లా అధ్యక్షుడు పీఆర్కేకు జ్ఞాపికను బహూకరిస్తున్న దృశ్యం

మాచర్ల: పట్టణం, రూరల్ ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొని అందరికీ మూడు రోజులుగా అందుబాటులో ఉంటున్న పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలు అభిమానంతో తరలి వచ్చారు. ఆదివారం ఉదయం నుంచే పలు మండలాల నుంచి కీలక నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పీఆర్కే తన కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు చిత్రపటాలకు నివాళులర్పించారు. రాబోయే రోజుల్లో అందరం పార్టీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని పీఆర్కే వద్దకు తరలివచ్చారు. శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనతో ఫొటోలు దిగి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

బహుమతులు అందజేత

దాచేపల్లి : మండలంలోని తక్కెళ్లపాడులో ఆదివారం మండల స్థాయి షటిల్ పోటీలు నిర్వహించారు. డాక్టర్ నారదాసు నాగేశ్వరరావు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను డాక్టర్ నారదాసు రవిచంద్ర ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 14 జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి వాసు–సునీల్, రెండవ బహుమతి రవిచంద్ర–వజ్రం, మూడవ బహుమతి రాములు–విజయ్ సాధించారు. విజేతలకు మెమెంటోలు, నగదు అందజేశారు. క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తానని డాక్టర్ రవిచంద్ర చెప్పారు.

యోగ విజ్ఞాన సేవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

దాచేపల్లి : యోగ విజ్ఞాన సేవ సంఘం అధ్యక్షుడిగా యర్రంశెట్టి గోపినాథ్ ఎన్నికయ్యారు. యోగ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పార్థసారథి, కార్యదర్శిగా అక్కిరాజు, సహాయ కార్యదర్శిగా శేషగిరి, కోశాధికారిగా బాలకృష్ణ, సభ్యులను ఎన్నుకున్నారు. నూతన సభ్యులను అభినందించి సన్మానించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల మరణం ఎంతో బాధాకరం



పేర్ల మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీఆర్కే

మాచర్ల రూరల్: వైఎస్సార్‌సీపీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి పిన్నెల్లి కుటుంబానికి వెన్నంటి నిలుస్తున్న గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్ల మల్లయ్య, మున్నా కాశయ్య, పరిమళ ఏసయ్యలు ఆకస్మికంగా మృతి చెందటం ఎంతో బాధాకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జమ్మలమడక గ్రామంలో ఇటీవల మృతి చెందిన పేర్ల మల్లయ్య, మున్నా కాశయ్య, పరిమల ఏసయ్యల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామాభివృద్ధిలో వీరి కృషి ఎంతో ఉందని, వీరి అకాల మరణం పార్టీకి నష్టదాయకమని, వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎంపీపీ పేర్ల అక్కమ్మ, పోతురెడ్డి కోటిరెడ్డి, బూడిద సైదులు, గొబ్బూరి ఆదెయ్య, గోపాల్‌రెడ్డి, గురవయ్య, శ్రీనివాసరావు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



పిడుగురాళ్ల: పట్టణంలోని రసూల్ పేట ఎంపీపీ స్కూల్‌లో ఆదివారం గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిడుగురాళ్ల రోటరీ క్లబ్ ఆఫ్ లైమ్ సిటీ అధ్యక్షుడు గుండా అశోక్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. భవనాశి నరసింహారావు, నీరుమళ్ల రాజేష్, కృష్ణకాంత్, ముక్తా రెడ్డి, గర్నె సుబ్రహ్మణ్యం, ఏలూరి పుల్లారావు, పసుపమర్తి రమేష్‌బాబు, అమీర్‌అలీ, ఆలపాటి రాము, గొడవర్తి అనంతరామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.